18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
సోమవారం | 28 అక్టోబర్ 2024 | పేజీలు 10

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో

# కేదార గౌరీ వ్రతం : ఈఓ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో నవంబర్ 1వ తేది శుక్రవారం ఉదయం 7 గంటలు నుండి దేవస్థానం ప్రాంగణంలో శ్రీ కృష్ణదేవరాయలు మండపంలో సామూహిక కేదార గౌరీ వ్రతం జరుగుతుందని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈఓ చంద్ర శేఖర్ ఆజాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కంకర కష్టాలు..

# ఇళ్ల నిర్మాణాలు ఇక కష్టం

### గృహ నిర్మాణం మరింత ప్రియం

చెక్ పోస్ట్ పెట్టారు... సంచి నింపుకుంటున్నారు

ఆకాశాన్నంటుతున్న కంకర ధరలు

లబోదిబోమంటున్న ప్రజలు



ప్రభుత్వ తీరుపై ప్రజాగ్రహం... నాడు తొలగిస్తామన్నారు... నేడు మొదలు పెట్టారు... గత పాలకుల విధానాన్నే అనుసరిస్తున్న ప్రభుత్వం... కంకరకు కప్పం కట్టల్సిందే... లబోదిబోమంటున్న గృహ నిర్మాణ లబ్ధిదారులు... మళ్లీ మొదలైన పన్నుల వసూలు... కంకర, డస్ట్‌కు అదనపు పన్నులు చెల్లించాల్సిందే... ప్రభుత్వం తీరుపై గృహ నిర్మాణ లబ్ధిదారుల ఆగ్రహం.... గృహ నిర్మాణానికి ప్రధానమైన వనరు... ఒకప్పుడు సరసమైన ధరతో అందరికీ అందుబాటులో ఉండేది... పేదలు పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టేవారు... ఏమైందో ప్రభుత్వం కంకరపై కన్నేసింది... పన్ను పేరుతో రెచ్చిపోయింది... గుత్తేదారును నియమించింది... ముక్కు పిండి వసూలు చేస్తోంది... ధరలు భారీగా పెరిగాయి... పేదల పక్కా గృహ నిర్మాణం ఆగిపోతోంది... భారీ ధరతో కంకర కొనలేక... సరఫరా చేయలేక... వాహన యజమానులు చేతులెత్తేస్తున్నారు... ప్రభుత్వ తీరుపై ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది.

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట ప్రజలు గృహ నిర్మాణం చేపట్టాలంటే ప్రధాన ముడిసరుకు కంకర. నెల ముందు సరసమైన ధరలకు అందుబాటులోకి ఉండేది. పేదలు అప్పో.. సొప్పు చేసి గృహ నిర్మాణం చేపట్టి సొంతింటి కల సహకారం చేసుకోవాలని కలగనేవారు. ఆదిశగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. గతంలో ప్రభుత్వం జగనన్న గృహ నిర్మాణం పేరుతో వేల ఇల్లు మంజూరు చేసింది. నిర్మాణ పనులు శరవేగంగా సాగాయి. పట్టణ కేంద్రాలలో సైతం భవన నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. అయితే ప్రధాన ముడిసరుకైన కంకర ధర ట్రాక్టర్‌లోడ్ రూ.2800లు, టిప్పర్ లోడ్ రూ.10,300లకు సరఫరా చేసేవారు. అయితే ప్రభుత్వం పన్ను వసూలు చేయాలని తీసుకున్న నిర్ణయం గృహ నిర్మాణాల పై తీవ్ర ప్రభావం చూపుతోంది. కంకర విక్రయంపై భారీగా పన్ను విధించింది. ప్రైవేటు గుత్తేదారుని నియమించి కంకర క్వారీ వద్ద ప్రత్యేక తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. దీంతో తక్కువ ధరలకే దొరుకుతున్న కంకర ధరలు ఆకాశాన్నంటాయి. ట్రాక్టరు కంకరకు క్వారీ వద్దే రూ.3200లు, టిప్పరుకు రూ.15వేలు చెల్లించాలి. వాహనాల ద్వారా ఇళ్లవద్దకు చేర్చడానికి రవాణా చార్జీలు కలిపితే రూ.3800లు నుండి రూ.4500లు దాకా, టిప్పర్ ధర రూ.15వేలు నుండి రూ.18వేలు చెల్లించాల్సన దుస్థితి నెలకొందని వాహన యజమానులు, ప్రజలు వాపోతున్నారు. కంకర సరఫరాతో బతుకుతున్న ట్రాక్టర్ యజమానులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. వాహన యజమానులు కంకర సరఫరాతో

మిగతా 2లో

# లోకకల్యాణార్థం శ్రీరామ యంత్ర రథయాత్ర

### కంచి పీఠాధిపతి విజయేంద్ర

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సనాతన ధర్మం, ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ తిరుమల శ్రీవారి పాదాల చెంత నుంచి శ్రీరామ జన్మస్థలమైన అయోధ్యకు శ్రీరామయంత్ర రథయాత్ర చేపడుతున్నట్లు కంచి పీఠాధిపతి విజయేంద్ర తెలిపారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్ట్, శ్రీకంచి కామకోటి పీఠం, చిన్మయి సేవా ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ యాత్ర సాగుతుందని తెలిపారు. ఈ మేరకు ఇస్కాన్ రోడ్డులోని కంచిమఠంలో ఏర్పాటు. చేసిన శ్రీరామ యంత్రంతో పాటు కంచి కామాక్షి అమ్మవారికి ఆదివారం ప్రత్యేక వేది పండితులనే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కంచి పఠాధిపతి విజయేంద్ర సరస్వతి పాల్గొని పూజలు నిర్వహించి అనుగ్రహ భాషణ చేశారు. శ్రీరామ యంత్ర యాత్రలో భాగంగా అయోధ్యలో నవంబర్ 18 నుంచి జనవరి ఒకటవ తేదీ వరకు 45 రోజుల పాటు మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వశాంతి మహాయాగం చేపట్టడం జరుగుతుందన్నారు. సుమారు 1200 మందికి పై వేద పండితులన ఈ మహాయాగం అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహిస్తారని తెలిపారు.



ధర్మసంస్థాపనార్థం భగవంతుడు దశావతారాలు ఎత్తారని, అందులో భాగంగానే మానవ రూపంలో శ్రీరాముడు ఆవిర్భవించి ధర్మాన్ని రక్షించడంతో పాటు సనాతన ధర్మాలను మానవాళికి తెలియజేసిన పుణ్యమూర్తిగా విరాజిల్లారన్నారు. అంతటి మహాపురుషుడు బాల రాముడుగా వెలిసిన క్షేత్రం అయోధ్య అని అన్నారు. అయోధ్య క్షేత్రంలో భక్తుల దర్శనార్థం

మిగతా 2లో

# కాణిపాకం గణనాథుని సేవలో ఎంపీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల్ల ప్రసాద్ రావు ఆదివారం దర్శనం చేసుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరింటెండెంట్ వాసు, కోదండపాణి, అర్చకులు, స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ఆశీర్వచన మండపంలో వేదపండితులచే ఆశీర్వచనం చేసిన అనంతరం ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, ఆలయ ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ మణి నాయుడు, జిల్లా నాయకులు, మండల నాయకులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్, రవి పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేశవ సేవా సమితి, సేవా భారతి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ శ్రీరామ్ గురూజీ వారి వైద్య బృందంచే ఆదివారం రైల్వే కాలనీలోని సరస్వతీ శిశు మందిర్ లో సిద్ధ ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించా రు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కే.కిరణ్ కుమార్, ఈ




రాఘవేంద్ర పాల్గొని కీళ్ళ, నడుము, మెడ నొప్పులు సమస్యలతో వైద్య సేవలను అందించారు. వారు మాట్లాడుతూ దేశంలో మన పూర్వీకులు కనుగొన్న ఆయుర్వేద వైద్య చిట్కాలతో అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కొన్ని అల్లోపతి వైద్యంతో నయం కానివి మన పూర్వీ కులు కనుగొన్న వైద్య చిట్కాలతో నయమవుతున్నాయన్నారు. దేశంలోని అన్ని రుగ్మంతలకు వైద్యం ఉన్న అందుబాటులో లేవని మన ప్రచారం ద్వారా వాటిని అందుబాటులోకి తెచ్చి ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయాలని ఉద్దేశంతో శిబిరాన్ని నిరసిస్తున్నామన్నారు. గుదిబండ ముని రత్నం మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాన్ని ముందుకు తీసుకెళ్లి శాశ్విత ప్రతిపాదకలో రోగులకు నిరంతరం సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం 65మందికి సిద్ధ ఆయు ర్వేద పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పగడాల ఈశ్వం ప్రసాద్, డాక్టర్ కీర్తి వెంకయ్య, మంజువాణి, టీ.ధనంజయ, రాజేంద్ర, శరవణ పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి సమావేశం జయప్రదం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** హెూటల్ గ్రాండ్ రిడ్జ్‌లో సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే ఎన్‌డిఏ కూటమి సమావేశాన్ని జయప్రదం చేయాలని టిడిపి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి పార్లమెంటు పరిధిలోని తిరుపతి చంద్రగిరి శ్రీకాళహస్తి సత్యవేడు సూళ్లూరుపేట, వెంకటగిరి గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నియోజకవర్గ ఇన్చార్జీలు, పార్లమెంట్‌కు పోటీ చేసిన అభ్యర్థులు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు హాజరుకావాలని కోరారు.

## పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వెంకటసుబ్బయ్య



ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆయుధపూజను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఆయు ధాలకు, వాహనాలకు ఆయుధ పూజను చేశారు. పురోహితులచే వేద మంత్రాలు చదివించారు. ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు ఆయుధ పూజలో పాల్గొన్నారు.

## 27న మెగా జాబ్ మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్, సీడ్అఫ్ డిఆర్‌డిఎ సంయుక్త ఆధ్వర్యంలో భవాని నగర్‌లోని గేట్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు గెట్ డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో కోల్మాన్ మాన్ సర్వీసెస్, ముత్తూట్ గ్రూప్, జస్ట్ డయల్, అపోలో ఫార్మసీ, ఎక్సెస్ బ్యాంక్ బ్యాంక్ జాతీయ కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. పదో తరగతి లేదా ఇంటర్మీడియట్, ఐటిఐ, లేదా డిప్లమాలో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన యువతి అర్హులన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతి యువకులు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యా అర్హతకు సంబంధించిన సర్టిఫికెట్స్ జిరాక్స్, బయోడేటా ఫామ్‌తో ఈ క్రింది రిజిస్ట్రేషన్ లింకులో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఈ క్రింది 8143576866 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ధ్యానం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం

### పిరమిడ్ మాస్టర్ రాఘవేంద్రరావు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బహదూర్ పేట శ్రీ జ్ఞాన ప్రసూనాంబ ధ్యాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ నాయుడుపేట రాఘవేంద్రరావు. సంస్థ చైర్మన్ సుబ్బారావు ధ్యాన కేంద్రం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ చైర్మన్ రంగయ్య, సంస్థ సభ్యులు పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. సంస్థ సభ్యులు మాట్లాడుతూ ఇప్పుడున్న కాలక్రమేనా పిల్లలు, పెద్దలు అధిక ఒత్తిడితో గురవుతు న్నారు. దీనికి విరుగుడు ధ్యానమే ప్రతి ఒక్కరూ ధ్యానం ద్వారానే మానసిక ఉల్లాసాన్ని పెంపొందించొచ్చని తెలిపారు. అలాగే ధ్యానం సకల రోగ నివారిణి, ధ్యానం సకల భోగ కరణి. ధ్యానం సత్య జ్ఞాన ప్రసాదిని. ధ్యానం అంటే అనాపానసతి అంటే శ్వాస మీద ధ్యాస అనే అర్థం పట్టణ ప్రజలకు ఇక్కడ ఉచితంగా ధ్యానం నేర్పిస్తారు. కావున ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

## కంకర కష్టాలు...ఇళ్ళ నిర్మాణాలు ఇక కష్టం

(మొదటిపేజీ తరువాయి)

జీవనం గడిపేవారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నును ఎత్తివేస్తామని హామీ అధికారంలోకి వచ్చారు వందరోజులు గడుస్తోంది గత సర్కార్ నిర్ణయానికి వంత పాడుతూ పన్ను వసూళ్లకు తెరలేపారు.ప్రస్తుత నిర్ణయంతో సరఫరా నిలిపివేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్ లోడ్డు కంకరకు గుత్తేదారు 750 రూపాయలతో రసీదు ఇస్తున్నారు. అయితే రూ.2200లు వసూలు చేస్తున్నారు. ఇన్ని ఏళు ్లగా లేని విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టి పన్నులు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేయడం తగదని వారు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. దీంతో ప్రభుత్వ పక్క భవనాల నిర్మాణం మరింత పెరుగుతోంది. పనులు ఆగిపోయే పరిస్థితులు దాపురి స్తాయి. పేదల సొంతింటి కలను దూరం చేయాలనే ప్రభుత్వం ఇలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకొంటోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పన్నులు పేరుతో కంకర ధరను భారీగా



పెంచే నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని,తనిఖీ కేంద్రాలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అట్లుకానియడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని..రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరిస్తున్నారు.

## లోకకల్యాణార్థం శ్రీరామ యంత్ర రథయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిష్టించేందుకు ప్రత్యేకంగా శ్రీరామమంత్ర పత్రాల ను రూపొందించి పూజలు నిర్వ హించడం జరిగిందన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ తరహాలో అయోధ్యలో సైతం సనాతన ధర్మం మరింత ప్రచారం సాగాలని కాంక్షిస్తూ శ్రీచక్రం తరహాలో ఈ శ్రీరామ మంత్ర పత్రాలను అయోధ్య ఆలయంలో ప్రతిష్టించడం జరుగుతుందని తెలిపారు. శ్రీరామ మంత్ర రథయాత్ర తిరుపతి నుంచి బయలు దేరి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్రం మీదుగా సుమారు 1800 కిలోమీటర్లు సాగుతూ అయోధ్యకు చేరుకుంటుందని తెలిపారు. ఈ యాత్రలో భక్తులం దరూ పాల్గొని శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం కంచి పీఠాధిపతి శ్రీరామ మంత్ర రథానికి పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, జేఈఓ వీరబ్రహ్మం, కంచి మఠం ప్రతినిధులు, భక్తులు, యాత్ర నిర్వాహకులు పాల్గొన్నారు.





## టీడీపీ సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో ఉండాలి

### టీడీపీ మండల అధ్యక్షులు తిరుమల రెడ్డి

### టీడీపీ సభ్యత్వమే ప్రతి కుటుంబానికి భరోసా

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** టీడీపీ సభ్యత్వమే ప్రతి కుటుంబా నికి భరోసా కల్పిస్తుందని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి అన్నారు. రామచంద్రాపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ నాయకులతో కలసి సభ్యత నమోదుపై తెలుగుదేశం పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్క టిడిపి అభిమాని, కార్యకర్త కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ పాత సభ్యత్వం రెన్యువల్, కొత్త సభ్యత్వం నమోదు చేసుకోవచ్చన్నారు. 18 సంవత్సరాలు వయస్సు కలిగిన టిడిపి అభిమానులు, రాష్ట్ర అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ సభ్యత్వం చేసుకోవచ్చు అన్నారు. టిడిపి సభ్యత్వం నమోదు కొరకు ఓటర్ ఐడి, ఆధార్ నెంబర్, ఫోటో ఫోన్ నెంబర్ తో పాటు సభ్యత్వం రుసుము 100 రూపాయలు చెల్లించాలన్నారు. అదే జీవితకాల సభ్యత్వం కావాలంటే లక్ష రూపాయలు చెల్లించాలని పేర్కొన్నారు. వాట్సప్ యాప్ ద్వారా గాని, టెలిగ్రామ్ బాట్ ద్వారా గాని, వెబ్సైట్ ద్వారా గాని సభ్యత నమోదు చేసుకోవచ్చున్నారు. టిడిపి సభ్యత్వం కలిగిన ప్రతి కుటుంబానికి టిడిపి భరోసా కల్పిస్తుందని ఆయన తెలియజేశారు. టిడిపి కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని 2014 సంవత్సరంలో ప్రమాదవశాత్తు మరణించిన వారికి రెండు లక్షల ప్రథమ బీమా మొత్తాన్ని ఐదు లక్షలకు పెంచారని తెలిపారు. అదేవిధంగా సభ్యత్వం తీసుకున్న కుటుంబ సభ్యులకు వారి పిల్లలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పన కోసం నైపుణ్య శిక్షణను ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు గ్రామాలలో సభ్యత్వం నమోదు పై ప్రజలకు వివరంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి కోర హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ బిందు మాధవి, ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, జీవరత్నం యాదవ్, సునీల్ యాదవ్, గిరిధర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, వెంకటేష్ రెడ్డి, దేవరజులు రాయల్, గజ్జల మహేష్ రాయల్, ధనంజయలు రెడ్డి, ముద్దు కృష్ణారెడ్డి అపార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేడు ఏఆర్ పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : ఎస్పీ



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఏఆర్ పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఉదయం 10:30 నుంచి నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్సీ స్థానాల గెలుపు కోసం సలహాలు, సూచనలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కర్ణాటక రాష్ట్రం బెంగళూరు పట్టణంలో కృష్ణ సుమ్మిట్ కన్వెన్షన్ నందు జరిగిన బెంగుళూరులో నివాసం ఉంటున్న ఉమ్మడి కృష్ణా గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల పట్ట భద్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపు కోసం సలహాలు సూచనలు ఇచ్చిన కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ తూర్పు రాయల సీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్. ఈ కార్యక్రమంలో గుంటూరు కృష్ణ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా, ఉభయ గోదావరి జిల్లాల అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం. ఎమ్మెల్సీ అశోక్ బాబు ,ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ,ఎక్స్ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## నేడు అనగాని సత్యప్రసాద్ తిరుపతి జిల్లా రాక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 28, 29 తేదీల్లో తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న సోమవారం మధ్యాహ్నం 01.05 గం.లకు మంత్రి రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారని, అనంతరం తిరుపతి పట్టణంలో స్థానిక కార్యక్రమాలలో పాల్గొని రాత్రి బసచేయనున్నారని, 29 ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారని, అనంతరం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎంపీని కలిసిన జనసేన నాయకుడు మహేష్ స్వరో

**ఐరాల, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక ఎంపీ కార్యాలయంలో ఆదివారం ఉదయం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు ను మర్యాదపూర్వకంగా చిత్తూరు జిల్లా నాయకులు ఎం.మహేష్ స్వరో, మర్యాద పూ ర్వకంగా కలిశారు. అనంతరం స్థానిక సమస్యలు,ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. మహేష్ స్వరో మాట్లా డుతూ డిల్లీలో ఉన్నా సరే ఎల్లప్పుడూ చిత్తూరు జిల్లా అభివృద్ధి, చిత్తూరు ప్రజల అభివృద్ధి కొరకు ఎంపి చేస్తున్న విశిష్ట కృషి అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. గౌరవ ఎంపి దగ్గుమల్ల ప్రసాదరావు ఆధ్వర్యంలో చిత్తూరు పార్లమెంట్ మరింత రెట్టింపు స్థాయిలో అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## వరసిద్ధుని నిత్యాన్నదానపథకానికి రూ.లక్ష విరాళం

**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన పథకానికి తిరుపతి జిల్లా తిరుపతి జిల్లా తిరుపతి పట్టణానికి చెందిన అమరేంద్ర రావు కుటుంబ సభ్యులతో కలసి శనివారం లక్ష రూపా యలను డిడి రూపంలో అందజేశారు. దాతకు ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించిన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశా రు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా సర్కిల్ చుట్టూ ఇనుప కమ్మెలు

### పట్టించుకోని షార్ అధికారులు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఇటు చెన్నై నుండి అటు నెల్లూరు నుండి వచ్చే వాహనాలు సూళ్లూరుపేట మీదుగా శ్రీహరి కోట రాకెట్ కేంద్రానికి వెళ్లే వారికి ముందు స్వాగతం పలికే హెలీ క్రాస్ సర్కిల్ లోని 'సర్కిల్ ఇప్పుడు అధ్వానంగా తయారై ఉంది, దీని గూర్చి షార్ వారు పట్టించుకోక పోవడంతో సర్కిల్ చుట్టూ సగానికి పైగా ఉన్న ఇనుప గ్రిల్స్ కనిపించకుండా పోయాయి. ఉన్న సగభాగం గ్రిల్స్ పక్కకు వంగి పోవడంతో ప్రమాదకరంగా మారిపోయాయి. రాత్రి సమయాల్లో తిరిగే వాహనాలకు ఈ వంగి ఉన్న గ్రిల్స్ తగులుకుని పలు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన చెందుతు న్నారు. ఈ సర్కిల్‌లో అందమైన మొక్కలు వేసి గార్డెన్ ను తయారు చేయాల్సిన బాధ్యత షార్ అధికారులపైన ఉంది. ఈ సర్కిల్ అభివృద్ధి గురించి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ షార్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం ప్రగతి సంస్థ : పీసీఓ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ఎర్రంరెడ్డి గారి పల్లెలో నివాసం ఉంటున్నటువంటి నిరుపేద కుటుంబానికి చెందిన 9వ తరగతి చదువుతున్న 14 సంవత్సరాలు బాలికకు అదే గ్రామానికి చెందిన 31 సంవత్సరాలు అబ్బాయికి బాలి వివాహం జరిపించారు. గ్రామంలోని ఏఎన్ఎం. మహిళా పోలీస్ యొక్క సమాచారంతో ప్రగతి సంస్థ ఎంసిఓ ప్రభాకర చొరవతో ప్రగతి సంస్థ సిబ్బంది ఎర్రం రెడ్డి గారి పల్లెలో బాలిక నివాసం వద్దకు చేరుకుని బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చారు. శ్రీకాళహస్తి పోలీస్ స్టేషన్లో అబ్బాయి పైన కేసు నమోదు చేయడానికి వారి కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. పోలీస్ స్టేషన్లో గ్రామ పెద్దలు. నాయకులు సమక్షంలో అబ్బాయికి. అమ్మాయి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి మళ్లీ ఇలాంటి చట్ట విరుద్ధమైన వివాహం చేసుకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని అబ్బాయి కుటుంబ సభ్యులను మందలించారు. గ్రామం చుట్టు పక్కల బాల్య వివాహాలు జరగకుండా చూడాలని మరియు బాలికకు 18 సంవత్సరాలు పూర్తయ్యే వరకు ఎటువంటి హాని జరగకుండా ఉంటుందని గ్రామ పెద్దలు బాధ్యత తీసుకుంటున్నట్లు అందరి సమక్షంలో లిఖితపూర్వకంగా గ్రామ పెద్దల నుండి హామీ పత్రం తీసుకున్నాము. బాలిక చదువు మధ్యలో ఆగిపోకూడదని ఉద్దేశంతో ప్రగతి సంస్థ వ్యక్తిగత చొరవ తీసుకుని బాలికను దగ్గరలో ఉన్న రెసిడెన్షియల్ స్కూల్లో జాయిన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్ రాజారెడ్డి. నారాయణ. ఎంసిఓస్ ప్రభాకర, జయలక్ష్మి, శిరీష, సుభాష్ చంద్రబోస్, కౌన్సిలర్స్ రామయ్య, మధుకుమార్, వెంకటరత్నం పాల్గొన్నారు.




## అండమాన్‌లోనూ టీడీపీ సభ్యత్వం ప్రారంభం



**డక్కిలి, మేజర్‌న్యూస్:** అండమాన్ నికోబార్ దీవుల్లో 60 వేలు టీడీపీ సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా పెట్టుకొన్నట్లు అండమాన్ నికోబార్ దీవుల పార్టీ వ్యవహారాల ఇన్చార్జి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు వెంపటి మాధవనాయుడు తెలిపారు. ఆదివారం ఆయన ఫోన్లో మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. అండమాన్ నికోబార్ దీవుల టీడీపీ అధ్యక్షుడు మాణిక్యాలరావు అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే అన్లైన్లో ఏర్పడ్డ కొంత సాంకేతిక ఇబ్బందులు కారణంగా సభ్యత్వ నమోదు ఆలస్యమవు తుందన్నారు. త్వరలో దాన్ని అధిగమించి సభ్యత్వ నమోదులో అను కొన్న లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. ఇక్కడ తెలుగు వారు సుమారు 5 లక్షల మంది ఉన్నారని చెప్పారు. అయితే వారు వివిధ పార్టీల్లో సభ్యత్వం పొంది వున్నప్పటికీ టీడీపీలో సభ్యత్వం సీకరించేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ నగరం ఎంపి అప్పలనాయుడుతోపాటు అండమాన్ నికోబార్ దీవులకు చెందిన టీడీపీ నేతలు పాల్గొన్నట్లు వివరించారు.

## 108 వరసిద్ధుని నామాల పాటల రికార్డింగ్ అందజేత

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానానికి ఐరాల మండలంలోని పొలకల గ్రామానికి చెందిన హేమలత అనే భక్తురాలు వరసిద్ధి వినాయక స్వామి వారి 108 నామాలతో 1001 కార్డులను ముద్రించి, 108 వినాయకుని నామాల పాటలు రికార్డింగ్‌ను ఆదివారం ఉదయం దేవస్థానం కార్యా లయంలో ఆలయ ఎఈఓ రవీంద్రబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ భక్తురాలకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## 31న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఈనెల 31వ తేదిన తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం సందర్భుంగా స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఇందుకు సంబంధించి 30వ తేది బుధవారం తిరుమలలో సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించాలని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# జోస్ అలుకాస్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే

### నగరంలో సందడి చేసిన సినీ నటి ఐశ్వర్య రాజేష్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సినీనటి ఐశ్వర్య రాజేష్ చిత్తూరు నగరంలో సందడి చేశారు. ఆదివారం చిత్తూరు నగరంలోని స్థానిక పలమనేరు రోడ్డు సమీపంలో నూతన జోస్ ఆలుక్కాస్ షోరూంను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ఉదయం 11.30 గంటల కి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీనటి ఐశ్వర్య రాజేష్ సెలబ్రిటీగా విచ్చేసి ప్రారంభోత్సవ కార్యక్ర మంలో సందడి చేశారు. అంతక మునుపు జోస్ ఆలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ అలుకాస్, పాల్ అలుకాస్, జాన్ అలుకాస్ చిత్తూరు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి సత్కరించారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ చిత్తూరు నగరంలో ఆధునిక హంగులతో కూడిన నగలదుకాణం ప్రజలకు అందుబాటులోకి రావ దం జరిగిందని ఇందులో వివిధ రకాల బంగారు, వజ్రాలతో తయారు చేసిన ఆభరణాలను నగర ప్రజలకు జోస్ అలుకాస్ తీసుకురావడం జరిగిందన్నారు. అనంతరం సినీనటి ఐశ్వర్య రాజేష్ మాట్లా డుతూ చిత్తూరు ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాల కు, తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జోస్‌అలుకాస్ డైరెక్టర్లు మాట్లాడుతూ తమ సంస్థలో వజ్రాల పై 20 శాతం, ప్లాటినంపై ఏడు శాతం, బంగారు, వెండి ఆభరణాలకు జీరో శాతం తరుగు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి చెన్నకేశవులు నాయుడు, టిడిపి నాయకులు జీవన్, టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరి వసంత్ కుమార్ పాల్గొన్నారు.



# అమ్మా గంగమ్మ.. నిలువు దోపిడికి అడ్డుకట్టలేదా?

**- ప్రతిచోట భక్తుల నిలువు దోపిడీ**
**- నియంత్రించడంలో విఫలమైన ఆలయ సిబ్బంది,**
**యూహెచ్ఆర్ఎఫ్ చైర్మన్ డాక్టర్.పైడి అంకయ్య**



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ నుండినే కాకుండా ఇటు తమిళనాడు,అటు కర్ణాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని తిరుపతి నుండి తన మొక్కు తీర్చుకోవడానికి వచ్చిన యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్ పైడి అంకయ్య మాట్లాడుతూ భక్తుల సౌకర్యాలు కల్పించడంలో దేవస్థాన సిబ్బంది విఫలమైనదని ఆయన అన్నారు.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులను నిలువు దోపిడి చేస్తున్నారని ఆయన అన్నారు.దేవస్థానం ఆవరణ లోనికి సెల్ ఫోన్లు నిషేదమని బోర్డులు ఏర్పాటు చేశారని,వీటిని చెక్ చేయాల్సిన బాధ్యత దేవస్థానం వాళ్ళ పై ఉందా లేక సెల్ఫోన్ టెండర్ దారులా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అక్కడ ఏర్పాటు చేసిన లైవ్ డిటెక్టర్ పనిచేయడం లేదు.ఐనా అక్కడున్న సిబ్బంది యాత్రికుల పై గొడవ చేస్తున్నారు. భక్తులపై చెయ్యి చేసుకుంటున్నారు.ఇదేమని అడిగితే నలబైలక్షలు పెట్టి టెండర్ ఎత్తుకున్నాము.మేము ఎలా సంపాదించుకోవాలి అంటూ మాట్లాడుచున్నారని,తెలిసిన వాళ్ళు వస్తే ఎటువంటి చెకప్ చేయకుండా పంపుచున్నారని, అమ్మవారి దర్శనార్థం వస్తే అమ్మవారిని చూడనీ యకుండా సిబ్బంది తోసేస్తున్నారని, అలాగే చిన్న బోగము, పెద్దబోగము సమర్పించే చోట వేటను బలి ఇవ్వాలంటే అదనంగా ఇవ్వాల్సిందేనని, తలకాయల వేలంలో వాళ్ళు ఎంత చెప్పితే అంత ఇవ్వాల్సిందేనని ఈ విషయంపైన ఈఓతో చరవాణి లో సంప్రదించానని,ఆయన మాట్లాడుతూ టెండర్లు రద్దుచేస్తామని చెప్పారని ఆయన అన్నారు.ఈ సమస్యల పైన త్వరలో దేవాదాయ దర్మాదాయ కమీషన్ పిర్యాదు చేయనున్నట్లు యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్ పైడి అంకయ్య తెలిపారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన ఎమ్మెల్యే థామస్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పాలసముద్రం మండలంలో ఎమ్మెల్యే థామస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలసముద్రం మండలంలో సభ్యత్వ నమోదు చేసేందుకు ఉత్సాహంగా ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. కార్యకర్తలు ప్రమాదవ శాత్తు మరణిస్తే ఐదు లక్షలు కుటుంబ సభ్యులకు అందజేస్తారు. సహజ మరణానికి రూ.10 వేలు ఇస్తారని, దేశంలో ఏ పార్టీ అధ్యక్షులు, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సభ్యత్వ నమోదు చేసిన కార్యకర్తలకు భరోసా ఇచ్చిన ఏకైక జాతీయ అధ్యక్షుడు మన నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అనంతరం రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి భీమ్ నుంచి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పాలసముద్రం మండలంలో అధిక శాతం నమోదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు చేస్తున్న పని అభివృద్ధిపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు మండల అధ్యక్షుడు స్వామిదాస్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండయ్య తదితరులు పాల్గొన్నారు.





## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యకర్తలకు కొండంత అండ:ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తుందని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. ఆదివారం మండలంలోని తిప్పినాయుడు పల్లి పంచాయతీలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కార్యకర్తల, ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లవేళలా కృషి చేయడం హర్షింపదగ్గ విషయం అన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు సభ్యత్వ నమోదును ఉపయోగించు కోవాలన్నారు. సభ్యత్వ నమోదు తో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టి బాబు నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్, టిడిపి నాయకులు చంగల్రాయిరెడ్డి, నరసింహ యాదవ్, వెంకటాద్రి నాయుడు, రాజమంద్రి రెడ్డి, రామకృష్ణారెడ్డి, ధర్మారెడ్డి, ముని చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మునీశ్వర స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నారసింహేపల్లి లో వైభవంగా మునీశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. నారసింహేపల్లి గ్రామం వద్ద ఎన్నో సంవత్సరాలుగా మట్టితో ఉన్న మనీశ్వర స్వామికి పూజా కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. నారసింహేపల్లి గ్రామస్తులు మరియు భక్తాదులు నూతనంగా మునీశ్వర స్వామి విగ్రహాన్ని సిమెంటుతో తయారుచేసి 41 రోజులు విశేష పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు ఆదివారం 42 రోజు స్వామి వారికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులచే మరియు భక్తతులచే నిర్వహింపజేశారు. చివరి రోజు స్వామి వారికి విశేష పూజ చేసి భక్తాదులకు తీర్థప్రసాదాలు ఆదరణ కార్యక్రమం నిర్వహించారు.మునీశ్వర స్వామి దేవాలయంలో బక్కాదులు ఎవరైనా మునీశ్వర స్వామి పూజ కార్యక్రమాలు నిర్వహింకోవచ్చు నని అందుకుగాను ప్రజలకు కావలసిన సౌకర్యాలు కూడా కల్పించామని నారసింహేపల్లి స్వామి దేవాలయం కమిటీ సభ్యులు తెలియజేశారు.



## సంస్కృతి వర్సిటీకి రాజభాష నాయక్ పురస్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** హిందీ భాషా వికాసం ప్రచార ప్రసారం కొరకు చేసిన వి శేష కృషికి జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయానికి రాజభాష నాయక్ పురస్కారం లభించింది. అండమాన్ నికోబార్‌లోని పోర్ట్ బ్లేయర్ లో జరిగిన 43వ అఖిలభారత రాజభాష శిక్షణ శిబిరం సమ్మేళనంలో హిందీ భాషా వికాసం ప్రచార ప్రసారంకు చేసిన విశేష కృషికి రాజభాష నాయక్ పురస్కారాన్ని విశ్వవిద్యాలయ రాజభాషా సెల్ సభ్యులు డా.ఎ.చారుకేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేస్తూ రాజభాష పురస్కరానికి రాజభాష సమితి సభ్యులు చేసిన కృషిని అభినందించారు.



### ఎమ్మెల్యే మురళీమోహన్ సమక్షంలో

# టీడీపీ తీర్థం పుచ్చుకున్న ఐరాల జెడ్పీటీసీ



**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండల జెడ్పిటీసి సుచిత్ర కన్నయ్య నాయుడు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఐరాల మండలం, కలికిరిపల్లె గ్రామంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జెడ్పిటీసి సుచిత్ర పాల్గొని ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాద రంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మురళీ మోహన్ సమక్షంలో లక్ష రూపాయలు కట్టి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వంను తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు సుచిత్ర కన్నయ్య నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల పార్టీ అధ్యక్షులు గిరిధర్ బాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, మాజీ మండల జెడ్పిటీసి లతాబాబు నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## శ్రీవారి సన్నిధిలో సినీ కథానాయకుడు కిరణ్ అబ్బవరం

**తిరుమల, మేజర్‌న్యూస్:** క సినిమా ఈ నెల 31 వ తేది దీపావళి సందర్భంగా విడుదల కానుంది.ప్రతి సినిమా విడుదలకు ముందు స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ సినిమా నాకు నా కెరీర్ కు చాలా ముఖ్యమైనది.ప్రేక్షక దేవుళ్ళు సినిమాని చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నా తమిళ, కన్నడ భాషల్లో థియేటర్లల కొరత కారణంగా రిలీజ్ తేది మార్చడం జరిగింది. మరో మూడు సినిమా ప్రాజెక్ట్స్ చేస్తున్న శ్రీవారి ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతున్న ప్రముఖ సినీ కథానాయకుడు కిరణ్ అబ్బవరం.





**నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ : జిల్లా కలెక్టర్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** నేడు చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

# ఇద్దరు గంజాయి వ్యాపారుల అరెస్టు

## - 20 కేజీల గంజాయి స్వాధీనం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు వారి ఆదేశాల మేరకు డి.ఎస్.పి పార్థసారధి ఆధ్వర్యంలో గంజాయి, ఎన్డిపిఎల్ అక్రమ వ్యాపారం, సరఫరా చేస్తున్నవారిపై నిఘా ఉంచడమైనది. అందులో భాగంగా ఆదివారం కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్‌కు అందిన సమాచారం మేరకు, రాళ్లబూదుగూరు పి ఎస్ ఎస్ఐ నరేష్, గుడుపల్లి పిఎస్ ఎస్ఐ శ్రీనివాసులు, శాంతీపురం, రామకుప్పం రెవిన్యూ అధికారులు వారి సిబ్బందితో పాటుగా తెలిపిన ప్రాంతంలో గంజాయి వ్యాపారం, సరఫరా చేస్తున్న వ్యక్తులపై దాడులు చేశారు. ఆదివారం శాంతీపురం మండలం, అటకలదొడ్డి గ్రామానికి చెందిన ఎనుముల మునేప్ప కొడుకు చంద్రప్ప యొక్క వ్యవసాయ పొలములో తనిఖీలు చేయగా, అక్కడ చంద్రప్ప వ్యవసాయ పొలంలో గంజాయి చెట్లను పెంచి అక్రమ వ్యాపారం చేస్తూ ఉండటంతో, అతన్ని రెవెన్యూ అధికారుల సమక్షంలో



05 కేజీల గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అదే విధంగా ఆదివారం మధ్యాహ్నం రామకుప్పం మండలం, వీర్నమల పంచాయితీ, గురుకులమడుగు గ్రామంలోని క్రిష్ణన్‌ను ఇంటి వద్ద అరెస్టు చేసి అతడి నుండి సుమారు 15 కేజీల గంజాయి (పచ్చి ఆకులు), ఎండిన గంజాయి ఆకులు 400 గ్రాములను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడమైనది అన్నారు. గంజా వంటి నిషేధిత మాదకద్రవ్యాల సాగు, నిల్వ, రవాణా, వినియోగం తీవ్రమైన శిక్షార్హ నేరమని తెలియజేస్తూ అటువంటి నేరంలో పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైన సందర్భాల్లో పీడీ యాక్ట్ (ప్రివెన్షన్ డిటెన్షన్ యాక్ట్) కింద కూడా చర్యలు తీసుకుంటామని శాంతిపురం, రామకుప్పం మండల ప్రజలకు హెచ్చరించారు. రామకుప్పం మండలంలో కొంతమంది తమ పొలాల్లో, ఇంటి అవరణంలో అక్రమంగా గంజాయి మొక్కలను పెంచుతున్నారు అనే సమాచారం మేరకు త్వరలోనే అట్టి ప్రదేశాలపై మరిన్ని దాడులు నిర్వహించి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

## శివయ్య సేవలో బాంబే హైకోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి బాంబే హైకోర్టు జడ్జి ఎస్ మంగేష్ పటేల్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం ఏ.ఈఓ సతీష్ మాలిక్ స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.



## సీనియర్ బాల్ బాడ్మినిటన్ టోర్నమెంట్‌లో సత్తా చాటండి

**- ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ చైర్మన్ బొల్లినేని జగన్నాథం నాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** నంద్యాలలో వచ్చే నెల 8.9.10 తేదీలలో జరగనున్న సీనియర్ బాల్ బాడ్మినిటన్ టోర్నమెంట్ లో పాల్గొని సత్తా చాటాలని సీనియర్ బాల్ బాడ్మినిటన్ టోర్నమెంట్ క్రీడాకారులకు ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ చైర్మన్ బొల్లినేని జగన్నాథం నాయుడు తెలిపారు. ఆదివారం ఆయన క్రీడాకారులను కలిసి వారికి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ నంద్యాలలో జరిగే క్రీడల్లో పాల్గొని బాగా ఆడి జిల్లా కి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, కోచ్ పాల్గొన్నారు.



## శివయ్య సేవలో మాజీ ఐఏఎస్ పివి రమేష్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ప్రముఖ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు రిటైర్డ్ ఐఏఎస్ పివి రమేష్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం ఏ.ఈఓ సతీష్ మాలిక్ స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.



# బోయకొండలో భక్తులపై టెండర్‌దారుల దాడులు

**- భక్తులతో మాట్లాడి సర్దిచెప్పిన ఈఓ ఏకాంబరం**

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ లో భక్తులపై క్లీనింగ్ టెండర్ దారుల అనుచరులు దాడులు చేసిన సంఘటన ఆదివారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలు గాలివీడుకు చెందిన సురేష్ రెడ్డి ఆర్మీలో పని చేస్తున్నారు. ఆయన తన బంధుమిత్రులతో కలసి ఆదివారం అమ్మవారికి పొట్టేలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడానికి వచ్చారు. పొట్టేలును అమ్మవారికి బలి ఇవ్వడానికి వెళ్ళారు. తలకాయల వేలంలో కూడా దేవస్థానం పెట్టిన బోర్డుకు,వారు పిలిచిన పాటకు ఏమాత్రం పొంతన లేకుండా ఉందని,ఎవరూ పాటపాడక పోవడంతో అక్కడే ఉన్న వాళ్ళు మనుషులే పాడటం ప్రారంభించారు. ఇదేమని అడిగితే. ఈఓను అడగండి అన్నారు. ఇంతలో అక్కడున్న వాళ్ళు ఫోన్ చేయడం తో దాదాపు 20మంది యువకులు వచ్చి ఏకదాటి వెనకనుండి కొట్టడం జరిగిందని ఈ క్రమంలో పొటేలు బలి ఇవ్వడం కోసం, టెండర్ దారుల నుంచి 400 రూపాయలు చెల్లించి రసీదు తీసుకున్నారు.అయితే అదనంగా మరో వంద వసూలు చేశారు ఈ క్రమంలో సురేష్ రెడ్డి బంధువులకు పొట్టేలు బలి చేసే టెండర్ దారుల మధ్య మాటామాటా పెరిగింది, ఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణలో సురేష్ రెడ్డి బంధువులకు ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని కొండ కింద ఉన్న ఆలయ ప్రథమ చికిత్స కేంద్రం నీకు తరలించి చికిత్సలు కల్పించారు. ఈ విషయం ఆలయ ఈవో దృష్టికి బాధితులు తీసుకెళ్లగా కొండపై నుంచి ప్రధానంగా చికిత్స కేంద్రానికి ఆలయ ఈవో వచ్చి ఇరువర్గాలను విచారించి గాయపడ్డ వారికి టెండర్ దారుల వద్ద నుంచి 50 వేల రూపాయలు నష్టపరిహారం తీసి ఇచ్చారు. ఇంతటితో ఈ విషయం సద్దుమనిగింది. అయితే తరచూ ఇలాంటి భక్తులపై దాడులు లాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

**ఈఓ వివరణ :** భక్తులకు టెండర్ దారులకు గొడవ జరిగిన విషయం తెలిసిన వెంటనే సంఘనా స్థలానికి చేరుకొని గాయాలైన భక్తులను ప్రథమ చికిత్స నిమిత్తం ఆసుపత్రికి చేర్పించి,దగ్గరుండి వైద్యసేవలు చేయించారని,ఇటువంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని,టెండర్ దారుని హెచ్చరించామని ఆయన అన్నారు.

# విద్యార్థులపై దాడి చేసిన పోలీసులను సస్పెన్షన్‌కు డిమాండ్

**- డీఎస్పీకి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ ఫిర్యాదు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తారకరామా స్టేడియంలో నిర్వహించిన కార్తీక్ లైవ్ మ్యూజిక్ షోకు వెళ్లిన యూనివర్సిటీ విద్యార్థులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఈస్ట్ డిఎస్పీ వెంకటనారాయణకు విద్యార్థులపై దాడికి పాల్పడిన కానిస్టేబుల్స్ ను సస్పెండ్ చేయాలని వినతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్ రవిలు మాట్లాడుతూ శనివారం రాత్రి ఏడు గంటల సమయంలో యూనివర్సిటీ విద్యార్థులు నరేంద్ర, వీరేష్ గ్రౌండులో ఉండగా నలుగురు స్పెషల్ పార్టీ పోలీసులు వచ్చి ఇక్కడ కూర్చోకూడదని చెప్పడంతో అక్కడ నుంచి వెళ్ళిపోతుండగా వెనక నుంచి వచ్చి మెడ పట్టుకుని తోసేశారు. విద్యార్థులు ఎందుకు సార్ మాపై దాడికి పాల్పడుతున్నారని, మేము యూనివర్సిటీ విద్యార్థుల మే అని చెప్పారు. దీంతో రవిబాబు నాయక్ అనే కానిస్టేబుల్ దుర్భాషలు ఆడుతూ యూనివర్సిటీ విద్యార్థులు అయితే ఏమైనా పీకుతారా, అక్కడ ఉన్న యూనియన్ నాయకులు అంతా నాకు తెలుసు, ఎస్పీ కూడా నన్ను చెయ్యలేరు అంటూ క్యాంపస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. మళ్ళీ అక్కడ ఆరు మంది పోలీసులు కలిసి వారిని చితకబాది మొబైల్స్ లాక్కుని స్టేషన్ బయటకు తరిమివేశారు. అక్కడ వున్న మిగతా విద్యార్థులు



ఎస్ఎఫ్ఐ నాయకులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన నాయకులు అక్కడికి చేరుకొని సీఐ రామయ్యతో మాట్లాడి మొబైల్స్ ఇప్పించారు. ఆ రాత్రి పోలీసులు అందరు బందోబస్తులో ఉండటంతో ఆదివారం నాడు ముప్పైమంది విద్యార్థులతో క్యాంపస్ స్టేషనుకి వెళ్లి కానిస్టేబుల్స్ పైన చర్యలు తీసుకోవాలని కోరారు. సీఐ రామయ్య స్పందిస్తూ విద్యార్థులను నేరుగా డియస్పి దగ్గరకు తీసుకెళ్లి మాట్లాడారు. డిఎస్పీ వెంకట నారాయణ మాట్లాడుతూ ఈ విషయం ఎస్పీతో మాట్లాడి విద్యార్థులపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని, మీరు కంప్లైంట్ ఇవ్వాలని, చెప్పడంతో ఫిర్యాదు రాసి ఇచ్చామని విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. ఈ విషయంపై సోమవారం కలెక్టర్ తీసుకెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అశోక్, తేజ,శ్రీనివాస్, వినోద్, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

**విద్యార్థులపై దాడి అమానుషం....**

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం తారకరామా స్టేడియంలో కార్తీక్ లైవ్ షోకు హాజరైన యూనివర్సిటీ విద్యార్థులపై దాడికి పాల్పడం అమానుషమని, దాడి చేసిన రవి నాయక్, ముగ్గురు కానిస్టేబుల్స్ సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాస నాగరాజు డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఎటువంటి నేరం చేయని ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులపై దాడి చేసిన కానిస్టేబుల్ లను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. అసాంఘిక శక్తులను నిలువరించలేక విద్యార్థి సంఘ నాయకులను తెలిసి మద్యం షాపులను తొలగించే నిరసన కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్నారని అక్కసుతో పోలీసులు ఈ రకంగా చట్ట విరుద్ధంగా ప్రవర్తించారని మండిపడ్డారు. గాయపడిన విద్యార్థులను దయ ఆసుపత్రిలో ఎస్ఎఫ్ఐ నాయకులు చేర్పించి వైద్య చికిత్స అందించారన్నారు. జిల్లాలో చట్ట వ్యతిరేకంగా వ్యవహరించిన పోలీసులపై ఎస్పీ చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇటువంటి ఘటనలు పునరావృతం కావడం శోచనీయం. ఈ పోలీసు దౌర్జన్య కాండను రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు. విద్యార్థులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే విద్యార్థులు నిర్వహించే పోరాట కార్యక్రమాలకు మద్దతుగా నిలిపిస్తామన్నారు.



## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి మనస్సులోని భావాలను తెలిపే మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బిజెపి సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి వాసులు ఆసక్తిగా తిలకించారు. నగరంలో 30శక్తి కేంద్రాల ద్వారా మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు. బిజెపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, మహిళా మోర్చా విగ్రహాల కళ్యాణి, టీ.సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లారపు రవి ప్రసాద్, చెంగల్ రాయలు, రామకృష్ణ, సుభద్రమ్మ, మన్ కీ బాత్ వీక్షించిన వారిలో ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



**కార్వేటినగరం, మేజర్న్యూస్:** మండలం కొట్టార్వేడు గ్రామ పంచాయతీ, మండల జనసేన పార్టీ కార్యదర్శి గంగయ్య కుమారుడు, సీఎంసి వెలూరు హాస్పిటల్లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో వైద్య ఖర్చులనిమిత్తం ఐదు వేల (5000) రూపాయలు ఆర్థిక సహాయం అందిం చారు. జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ యుగంధర్ పొన్న ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగరం మండల ప్రధాన కార్యదర్శి దేవేంద్రన్, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం



**కార్వేటినగరం, మేజర్న్యూస్:** మండలంలోని అన్నూరు పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగినది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ డి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశానికి డిసిసిబి అధ్యక్షుడు పోటుగారిభాస్కర్ మరియు కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా ఇన్చార్జ్ రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాబోవు సంస్థాగత ఎన్నికలకు, 29లో జరుగు సాధారణ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని చర్చించారు ప్రతి మండలం నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా ముందుండి రాబోవు ఎన్నికలను ఎదుర్కోవాలని వారు సూచించారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలమైందని దుయ్యబట్టారు. ఇక ప్రజలకు ప్రత్యమంగా కాంగ్రెస్ పార్టీ ఒకటే న్యాయం చేయగలరని ప్రజలు అనుకుంటున్నారు. కాబట్టి అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోవు ఎన్నికలకు సిద్ధమవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం అధ్యక్షులు, రైతు నాయకుడు జయచంద్ర రాజు,మాజీ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు గౌతమ్ కుమార్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక

రొంపిచెర్ల, మేజర్న్యూస్: రొంపిచెర్ల ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో కలుసుకున్నారు. రొంపిచెర్ల ఉన్నత పాఠశాలలో 1985-86 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 39 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు కలుసుకొని కుటుంబ పరిస్థితులు, యోగక్షేమాలను ఒకరి నొకరు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు అంతంత మాత్రమే ఉన్న సదుపాయాలు ఉన్న నేటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో గాని ఆర్థిక ఇబ్బందులతో గాని సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కృష్ణారెడ్డి, శివశంకర్ నాయుడు, హరినాథ, నారాయణ, చంద్రశేఖర్ ఆచారి, వినోద్ కుమార్, గురుస్వామి, మునేంద్ర, వంకాయల మహేష్, సహదేవ, రెడ్డప్ప నాయుడు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను దూషించిన స్టార్ కృష్ణపై చర్యలు తీసుకోవాలి

**తిరుపతి ప్రెస్క్లబ్, మేజర్న్యూస్:** మహిళలు అన్న విషయాన్ని చులకన భావంతో తమను దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడిన స్టార్ కృష్ణ అలియాస్ కాకి కృష్ణయ్య పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వడమాల పేట మండలం,ఎస్.వి పురం దళిత మహిళలు హేమావతి,ఉమాదేవి విజ్ఞప్తి చేశారు.ఆదివారం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ఓ సమస్య పైన తాము ఏర్పేడు పోలీస్ స్టేషన్ కు వెళ్లడం జరిగిందన్నారు. అయితే అక్కడ ఓ రైతు నుంచి కొలుగోలు చేసిన భూమిపై తాను నష్టపోయానంటూ ఆ



భూమికి రోడ్డు లేదంటూ ఆ రైతును దళితుడైన స్టార్ కృష్ణ బెదిరించారని తెలిపారు. నాకు తగిన సొమ్ము ఇవ్వకుంటే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని రైతును బెదిరించడంతో అక్కడే ఉన్న తమకు రైతు జరిగిన విషయాన్ని వివరించారన్నారు. దీంతో స్టార్ కృష్ణ చేస్తున్న తప్పుడు పనులను వద్దన్నందుకు తమపై స్టార్ కృష్ణ దౌర్జన్యానికి దిగారని వాపోయారు. దీనికి తోడు..జనం మధ్యలో ఇష్టారాజ్యంగా దూషిస్తూ బెదిరింపులకు పాల్పడాలని తెలిపారు. స్టార్ కృష్ణ ఆర్టీసీలో కండక్టర్ నుండి సూపర్వైజర్గా పని చేస్తూ దళిత నాయకుడు అని చెప్పుకుంటూ అనేక దందాలకు పాల్పడుతూ,అధిక మొత్తంలో ఆస్తులు సంపాదించారని ఆరోపించారు.అంతే కాకుండా ఆర్టీసీ డ్రైవర్ భార్యవైన నువ్వు నన్ను ఎదిరిస్తావా? అంటూ నీ భర్తను ఉద్యోగం నుంచి తొలగిస్తానని తనపై బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. కులం పేరుతో సొంత ఆస్తులు పెంచుకోవడం తప్ప..దళితులకు ఆయన ఎప్పుడూ న్యాయం చేసిందిలేదని స్పష్టం చేశారు.న్యాయం చేయకపోగా,ఇది తప్పు అని చెప్పినందుకు..నోటితో చెప్పలేని విధంగా దుర్భాషలాడుతూ,నాపై ఇష్టం వచ్చినట్టు దూషిస్తూ,నాపై దౌర్జన్యం చేసి,బెదిరించి,భయపెట్టిన స్టార్ కృష్ణ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మహిళలు ఏ.మణెమ్మ, కె.మంజుల, సి.నాగేశ్వరి, ముని వెంకటరమణ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### - ప్రగతి సంస్థ పిసిఒ రాజారెడ్డి, నారాయణ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం ఎర్రం రెడ్డి గారి పల్లెలో నివాసం ఉంటున్నటువంటి నిరుపేద కుటుంబానికి చెందిన 9వ తరగతి చదువుతున్న 14 సంవత్సరాలు బాలికకు అదే గ్రామానికి చెందిన 31 సంవత్సరాలు అబ్బాయికి బాలి వివాహం జరిపించారు. గ్రామంలోని ఏఎన్ఎం. మహిళా పోలీస్ యొక్క సమాచారంతో ప్రగతి సంస్థ ఎంసిఓ ప్రభాకర చొరవతో ప్రగతి సంస్థ సిబ్బంది ఎర్రం రెడ్డి గారి పల్లెలో బాలిక నివాసం వద్దకు చేరుకుని బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చారు. శ్రీకాళహస్తి పోలీస్ స్టేషన్లో అబ్బాయి పైన కేసు నమోదు చేయడానికి వారి కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. పోలీస్ స్టేషన్లో గ్రామ పెద్దలు. నాయకులు సమక్షంలో అబ్బాయికి. అమ్మాయి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి మళ్లీ ఇలాంటి చట్ట విరుద్ధమైన వివాహం చేసుకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని అబ్బాయి కుటుంబ సభ్యులను మందలించారు. గ్రామం చుట్టు పక్కల బాల్య వివాహాలు జరగకుండా చూడాలని మరియు బాలికకు 18 సంవత్సరాలు పూర్తయ్యే వరకు



ఎటువంటి హాని జరగకుండా ఉంటుందని గ్రామ పెద్దలు బాధ్యత తీసుకుంటున్నట్లు అందరి సమక్షంలో లిఖితపూర్వకంగా గ్రామ పెద్దల నుండి హామీ పత్రం తీసుకున్నాము. ఈ సందర్భంగా బాలిక చదువు మధ్యలో ఆగిపోకూడదని ఉద్దేశంతో ప్రగతి సంస్థ వ్యక్తిగత చొరవ తీసుకుని బాలికను దగ్గరలో ఉన్న రెసిడెన్షియల్ స్కూల్లో జాయిన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్ రాజారెడ్డి. నారాయణ. ఎం సి ఓస్ ప్రభాకర. జయలక్ష్మి. శిరీష. సుభాష్ చంద్రబోస్. కౌన్సిలర్స్ రామయ్య. మధు కుమార్. వెంకటరత్నం పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు గురుస్వామికి గౌరవ డాక్టరేట్

**రొంపిచెర్ల, మేజర్న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రొంపిచెర్ల గ్రామపంచాయతీ వారణాసివారి పల్లెకు చెందిన ఎం.గురుస్వామికి తమిళనాడు రాష్ట్రంలోని ఓ సంస్థ గౌరవ డాక్టరేట్



ను ప్రధానం చేసింది. 35 సంవత్సరాలుగా గురుస్వామి చిత్తూరు, తిరుపతి జిల్లాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఒక పక్క ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూనే మరో వైపు తెలుగు రంగస్థలిలో తన ప్రతిభ చాటుతున్నారు. రంగస్థలిలో పద్యాలు పాడటం, రంగస్థల ప్రదర్శనలు ఇవ్వడం, బృందాలుగా ఏర్పడి గ్రామాల్లోకి వెళ్లి జానపద పాటలు పాడటం, సామాజిక లోపాలను పోగొట్టేందుకు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నారు. వందల సంఖ్యలో ప్రదర్శనలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారు గుర్తించి డాక్టరేట్కు ఎంపిక చేశారు. ఈనెల 26న తమిళనాడులోని హొసూరులో ప్రైవేటు హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో గురుస్వామికి డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రస్తుతం గురుస్వామి తిరుపతిలోని బైరాగి పట్టెడ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు.

## ఎంపీ దగ్గుమళ్ళను కలిసిన జనసేన నాయకుడు

**ఐరాల, మేజర్న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక ఎంపీ కార్యాలయంలో ఆదివారం ఉదయం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు ను మర్యాదపూర్వకంగా చిత్తూరు జిల్లా నాయకులు ఎం మహేష్ స్వేరో, మర్యాద పూ ర్యకంగా కలిశారు. అనంతరం స్థానిక సమస్యలు,ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈసందర్భంగా మహేష్ స్వేరో మాట్లాడుతూ డిల్లీలో ఉన్నా సరే ఎల్లపుడూ చిత్తూరు జిల్లా అభివృద్ధికొరకు, చిత్తూరు ప్రజల అభివృద్ధికి ఎంపీ చేస్తున్న విశిష్ట కృషి అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. గౌరవ ఎంపి దగ్గుమల్ల ప్రసాద రావు ఆధ్వర్యంలో చిత్తూరు పార్లమెంట్ మరింత రెట్టింపు స్థాయిలో అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.



# నిర్దేశించిన ప్రదేశాలలోని టపాకాయలు అమ్మకాలు

## దుకాణదారులు భద్రత నియమాలు పాటించాలి ఆర్డీఓ రామ్మోహన్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దీపావళి సందర్భంగా లైసెన్సు కలిగిన వారు టపాకాయలను నిర్దేశించిన ప్రదేశాలలోని అమ్మకాలు జరపాలని తిరుపతి ఆర్డిఓ బి.రామ్మోహన్ సూచించారు. లైసెన్సు కలిగిన టపాకాయల దుకాణదారులతో రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులతో ఆర్డీఓ ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఆర్డిఓ బి రామ్మోహన్ మాట్లాడుతూ ఎంపిక చేసిన ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న టపాకాయల దుకాణాలు భద్రత విషయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. అధికారులు సూచించిన విధంగా షాపులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏ చిన్న ప్రమాదం జరిగిన అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, ఎక్కడ కూడా చిన్న పొరపాటు లేకుండా దుకాణాలు ఏర్పాటుతో అమ్మకాలు జరపాలన్నారు. తిరుపతి డివిజన్ పరిధిలో తిరుపతిలో 67, దరఖాస్తులు అందాయని, అందులో టీటీడీవి రెండు, మంగళం 2 ఉన్నాయన్నారు. అలాగే ఎర్రవారి పాలెం 2, వడమాల పేట 2, ఆర్ సి పురం 1, చిన్న గొట్టిగల్లు 4, తిరుపతిరూరల్ మండలం 2తో పాటు మొత్తం 78 టపాకాయల దుకాణాలకు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెన్యువల్ చేసుకున్న దుకాణదారులకు లైసెన్సులు మంజూరు చేసామన్నారు. దుకాణాల ఏర్పాటు కోసం సంయుక్తంగా రెవెన్యూ, పోలీస్, ఫైర్ శాఖలు అధికారులు పరిశీలించి ప్రదేశాలను నిర్దేశించిన మేరకే లైసెన్సుదారులు టపాకాయలు అమ్మకాలు జరపాలని ఆదేశించారు. ఇందులో 18శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. టపాకాయలు నిర్దేశించిన ప్రదేశాలలో అమ్మకాలు జరపాలని, ముందుగా సూచించిన విధంగా స్టాక్ వివరాలు తనిఖీ సమయంలో కచ్చితంగా ఉండాలన్నారు. భద్రతా ప్రమాణాలు తప్పనిసరి పాటించాలన్నారు. దుకాణాలలో చైల్డ్ లేబర్ లేదా మీ సొంత పిల్లలు కూడా అమ్మకాలు జరపరాదని సూచించారు. ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ తప్పనిసరిగా టపాకాయల దుకాణాలను షెడ్ల కోసం ఇనుప రేకులనే వాడాలని, ప్రతి దుకాణానికి మధ్య కనీసం 3మీటర్ల స్థలం ఉండాలని, రెండు డ్రమ్ముల నీరు, ఇసుక ఏర్పాటు చేయాలని తప్పనిసరిగా రెండు ఫైర్ ఎస్టింగ్ విషరులు ఉండాలన్నారు. టపాకాయలు అమ్మకాలు జరిగే ప్రదేశాలలో భారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ నాణ్యమైన వైర్లను వాడాలని, సేఫ్టీ ప్రమాణాలు పాటించి దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే దుకాణాలు ఏర్పాటు చేసిన తర్వాత పోలీసు వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రజలకు, వినియోగదారులకు అంతరాయం లేని విధంగా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ కార్యాలయ ఏవో ఝాన్సీ, అర్బన్ మండలం తహసిల్దార్ భాగ్యలక్ష్మి, చంద్రగిరి మండలం తహసిల్దార్ శ్రీరామ్ సుబ్బయ్య, ఎర్రవారిపాళ్యం రూప్ చంద్, పాకాల నిత్యానంద బాబు, డిఎఫ్ఓ శ్రీనివాసరావు, శ్రీనాథ రెడ్డి, విద్యుత్ శాఖ డిఈ ముని ప్రసాద్, ఆపరేషన్ సతీష్, నాగేంద్ర రావు, టపాసుల విక్రయదారుల అసోసియేషన్ యోగానంద, భాస్కర్, చంద్రమోహన్ గౌడ్, చక్రపాణి, రాధాపతి, లక్ష్మీపతి, సుబ్రహ్మణ్యం, దాము, నాటార్ శీను, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్వానంగా ఉన్న వెంకటరెడ్డి పాలెం ఆర్ అండ్ బి రోడ్డు

## రోడ్డుపై చేరి ఉన్న మురికి నీరు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిధిలోని నెల్లిపూడి గ్రామ పంచాయతీలో వున్న వెంకటరెడ్డిపాలెం ఆర్ అండ్ బి రోడ్డు అధ్వానంగా తయారయింది. ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకు రోడ్డు పైన నీరు చేరిపోయి రాకపోకలకు తీవ్ర అసౌకర్యానికి గురవుతుంది. దానికి తోడు పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు . రాత్రిపూట గుంతల్లో విష సర్పాలు, తేళ్లు, తదితర విష సర్పాలు తిరుగుతుంటాయి, భయం, భయంగా ఆందోళనలో ప్రజలు ఆ రోడ్డు పైనే తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది, రోడ్ల మీద పిచ్చి కుక్కలు కూడా తిరుగుతూ ప్రజలను భయం ఆం దోళనకు గురిచేస్తున్నాయి, ఎన్నో ఏళ్లుగా ఆర్ అండ్ బి రోడ్డుతో పాటు వీధులలో సిమెంట్ రోడ్డు లేక ఆ ప్రాంత ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దానికి తోడు రోడ్డు కాలువలు లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడల్లా వర్షపు నీరు చేరి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గత ప్రభుత్వ హ్యాములోనూ గ్రామపంచాయతీ వారికి, అధికారులకు పలుమార్లు తెలియజేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్, సంబంధిత ఉన్నతాధికారులు అయినా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.





# జుజీట్స్ చాంపియన్ షిప్ టోర్నమెంట్ శ్రీకాళహస్తి విద్యార్థులకు మెడల్స్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** జు జీట్స్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ ఆదివారం స్టేట్ ఛాంపియన్షిప్స్ కావలి పట్టణం పాతంభి రామ కళ్యాణ్ మండపంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు యశిన్ ఆధ్వర్యంలో జరిగింది. జుజీట్స్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ లో చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి చెందిన సింహపురి కరాటే అకాడమీ కోచ్ కే.ధనుష్ ఆధ్వర్యంలో 4 మెడల్స్ సంపాదించారు. జోషిత్ 45 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ గెలుపొందింది. 42 కేజీలు లితిక కేజీల గోల్డ్ మెడల్. 28 కేజీలు క్లారిస్ బ్రంజ్ మెడల్ అలాగే 28 కేజీలు నమస్వి బ్రాంజ్ మెడల్. గెలుపొందారు. గెలు పొందిన విద్యార్థులకు సెక్రటరీ యసిన్ మీదుగా మెడల్స్ అందజేశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులను అభినందనలు తెలియజేసి మరిన్ని మెడల్స్ గెలుపొందాలని ఆకాంక్షించారు.

సింహపురి కరాటి అకాడమీ ఆధ్వర్యంలో ఎక్కడ పోటీల్లో పాల్గొన్న కచ్చితంగా విద్యార్థులు మెడల్స్ గెలుపొందుతున్నారు. శ్రీకాళహస్తి మండలం. చిత్తూరు జిల్లాకే సింహపురి కరాటి అకాడమీ విద్యార్థులు మంచి పేరు తీసుకొస్తున్నారని అక్కడున్న ప్రజలు తెలిపారు. కోచ్ ధనుష్ ఆధ్వర్యంలో విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకొస్తున్నారని వారి తల్లిదండ్రులు చెబుతున్నారు. మన విద్యార్థులు రాష్ట్రంలో కాకుండా దేశంలోనే అన్ని పోటీల్లో పాల్గొని మంచి మెడల్స్ సంపాదించాలని కోరారు.

# శుభారం డిగ్రీ కాలేజ్ భూదాత విగ్రహం ప్రతిష్ట

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

పట్టణంలోని శుభారం డిగ్రీ కళాశాలలో కళాశాలకు భూమి దానం చేసిన రామమూర్తి విగ్రహాన్ని ఆదివారం శుభారాంట్రస్ట్ వారు ప్రతిష్టిం చారు. వారు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలు బ్రతికామన్నది కాదు ఎంతమందికి మంచి చేస్తాం అన్నది ముఖ్యం కొంతమంది వంద సంవత్సరాలు, 110 సంవత్సరాలు బతుకుతారు కానీ ఏమి లాభం. స్వామి వివేకానంద 33సంవత్సరాలు బతికారు. ఆదిశంకరాచార్యులు 32సంవత్సరాల బతికారు. అలాగే అలెగ్జాండర్ 33సంవత్సరాల బతికారు బతికిన జీవితం ఎంతైనా ఉన్ని ఆ సమయంలో సమాజానికి ఏమి మంచి చేస్తాం అన్నది ముఖ్యం సుబ్బారాం డిగ్రీ కళాశాలకు స్థలం ఇచ్చాం ఇంకా చాలా స్థలం ఖాళీగా ఉందిఅక్కడ జాబు ఓరియంటల్ కోర్సులు ప్రారంభించండి చాలా మందికి ఉపాధి అవకాశాలు కల్పించండి అన్నారు. ఇప్పటికే కళాశాలకు 15 కంప్యూటర్లు ఇచ్చాం. ఈ కళాశాల అభివృద్ధి కోసం మా శుభారాం ట్రస్ట్ సభ్యులు ఎప్పుడు మీకు అందుబాటులోనే ఉంటారు ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు మాట్లాడుతూ దానం చేసే గుణం కొంతమందికే ఉంటుంది అలాంటి దానగుణం ఉన్న వ్యక్తి రామ మూర్తి 1991లో పుంగనూరులోరాజీవ్ గాంధీ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ పెట్టినప్పుడు నేను మా మిత్రులతో కలిసి డొనేషన్ కోసం బెంగళూరు వెళ్ళాం అక్కడ రామ మూర్తి గారు నీ కలిసాం అప్పట్లోనే ఆయన మాకు 5516 రూపాయలు డొనేషన్ గా ఇచ్చారు ఎంతో సేవా భావం కలిగిన వ్యక్తి అన్నారు.



**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

చంద్రగిరి నియోజకవర్గం :
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు,
4.ఎర్రవారి పాలెం

వెంకటగిరి నియోజకవర్గం :
1. బాలాయపల్లి

సత్యవేడు నియోజకవర్గం :
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం,
4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 6301107116

## ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసరాలు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం లోని నగరి స్ట్రీట్‌లో ప్రత్యేక ప్రతిభా వంతులకు ప్రతి నెల తమ వంతు సేవా కార్యక్రమలు నిర్వహిస్తున్న హెల్పింగ్ హాండ్ సంస్థ ఆధ్వర్యంలో 155 వనెల సేవా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి షాకీర్ అలీ. వన్ టౌన్ సిఐ గోపి పాల్గొన్ని ప్రత్యేక ప్రతిభవం తులకు వృద్ధులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్ సంస్థ గత 155 నెలలుగా పేదలకు తల వంతు సహాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందన దగ్గర విషయం అన్నారు ఈ సేవా కార్యక్రమాలలో తమను కూడా భాగస్వాములు చేసుకొని హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించే విధంగా కృషి చేస్తామన్నారు.

## తెల్ల గుండ్లపల్లిలో మంకీ బాత్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన మంకీ బాత్ కార్యక్రమం మండలంలోని తెల్ల గుండ్లపల్లి లో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ ఆధ్వర్యంలో వీక్షించారు. మోడీ ప్రసంగాన్ని టీవీలలో కార్యకర్తలు శ్రద్ధగా వీక్షించారు కార్యక్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి భారత ప్రధాని మోడీ వివరించారు. సైబర్ నేరాల గురించి, రామాయణం, సంస్కృతి, యోగ, పాఠశాల కబడ్డీ, కోకో , ఆసక్తిగల కార్యక్రమాల గురించి భారత ప్రధాని నరేంద్ర మోడీ వివరించారు. కార్యక్రమంలో తెల్ల గుండ్లపల్లి గ్రామ ప్రజలు, బూత్ కమిటీ కార్యకర్తలు, ఢిల్లీ, సాయి, దయ, కృప, మునికృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మునీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**పలమనేరు మేజర్ న్యూస్ :** స్థానిక పాతపేట గోరితోట వెనుకవైపు ఉన్నటువంటి శ్రీ మునీశ్వర స్వామి భారీ విగ్రహం ముందు ఆదివారం గాండ్ల కులస్తులచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమానికి పలమనేరు పట్టణంలో ఉన్నటువంటి గాండ్ల సేవా సమితి సభ్యులు, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు కుట్టి మాట్లాడుతూ... మునిదేవర కార్యక్రమం చేసే ఏ కులం వారి కైనా సరే ఈ ప్రదేశంలో మునీశ్వర స్వామికి పూజలు తరతరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నామన్నారు. ఇంకను అక్కడ అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షణ్ముగం, మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**పలమనేరు మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ పలమనేరు సర్వీస్ ట్రస్ట్ పి ఈ ఎస్ వైద్య కళాశాల కుప్పం వారి ఆధ్వర్యంలో పలమనేరు పట్టణానికి చెందిన లేట్ మునస్వామి వారి జ్ఞాపకార్థం వారి కోడలు సునీత నాగరాజు 14వ వార్డ్ కౌన్సిలర్ పలమనేరు మున్సిపాలిటీ కుటుంబ సభ్యుల సహకారంతో ఉచిత నేత్ర చికిత్స శిబిరమునిర్వహించడం జరిగింది.ఇందులో 65 మంది కంటి పరీక్షలు నిర్వహించుకోగా 25 మందిని కంటి ఆపరేషన్ల కొరకు ఎంపిక చేయడం జరిగిందనివైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జయశంకర్,డాక్టర్ రవి, పుగలేంది,శ్రీరాములు శెట్టి, డాక్టర్ అమర్నాథరెడ్డి,చంద్రయ్య శెట్టి, టిడిపి నాయకులు బి ఆర్ సి కుమార్,రామ్మూర్తి,శ్రీధర్,నాయుడు,బాలాజీ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




# ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఆశయం

**- సొంతగడ్డకు మంచి చేయాలనే తపన సుకుమార్ సొంతం**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే లక్ష్యంతో విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు తన కెరీర్ కొనసాగిస్తున్నారు. తన ఉద్యోగ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి నేటి తరానికి ఆదర్శ వ్యక్తిగా, గ్రామంలో ఉద్యమ స్ఫూర్తి కలిగిన నేతగా ఎదుగుతున్నారు. తన జీవితంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినప్పటికీ ఎంతో కొంత అసంతృప్తి మిగిలే ఉంది. ఎలాగైనా అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే తపనతో అన్ని వర్గాల ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఏ గ్రామంలోనైనా వాల్మీకి విగ్రహాలు నెలకొల్పాలంటే సుకుమార్ బాబు ముందుండి అన్ని తానై ఆర్థికంగా, హార్దికంగా ఆదుకుని ఆదరించి విగ్రహ స్థాపన కోసం అవసరమైన నిధులు అందించి సహకరిస్తున్నారు. చదువు పూర్తి అయిన వెంటనే తండ్రికి ఇచ్చిన మాటకోసం సైన్యంలో చేరి సేవలందించారు. అనంతరం ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో, దృఢ సంకల్పంతో పోలీసు వృత్తిలో ఎస్సైగా కెరీర్ ప్రారంభించి అంచలంచలుగా పదోన్నతుల పొంది డిఎస్పీగా విధులు నిర్వహించారు. సుకుమార్ బాబు సేవలకు గుర్తుగా గతంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ సేవా పథకం అందుకున్నారు. అనంతరం వాలీబాల్ ఆటపై మక్కువతో పలువురి ప్రోత్సాహంతో జాతీయ క్రీడాకారుగా యుక్త వయసులోనే గుర్తింపు పొందాడు. ఉద్యోగ విరమణ అనంతరం పుంగనూరులో అనేక మంది క్రీడాకారులకు గురువుగా గుర్తింపు తెచ్చుకున్న సుకుమార్ రాష్ట్ర వాలీబాల్ క్రీడాకారునిగా ఎన్నికయ్యారుఅప్పటి రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చేతుల మీదుగా బెస్ట్ స్పైకర్ అవార్డును అందుకున్నారు. క్రీడా రంగానికి ఎనలేని సేవలు అందించిన ఘనత సుకుమార్ బాబుకి దక్కుతుంది. నిరుపేదలు ఏ సహాయం కావాలన్నా ముందుండి సాయం అందించే మనస్తత్వం కలిగిన సుకుమార్ బాబు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వాలంటరీ సేవా సంస్థ లు ప్రారంభించి సేవా కార్యక్రమాలు చేపట్టారు. పేదలకు అన్నదానం ఆర్థిక సాయం విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన కుమార్ బాబు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పుంగనూరు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని పుంగనూరు, పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## తెలుగు భాష సంస్కృతుల వికాసానికి కృషి చేద్దాం



**పలమనేరు మేజర్ న్యూస్ :** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి స్ఫూర్తిగా తీసుకొని అందరం తెలుగు భాష సాంస్కృతుల వికాసానికి కృషి చేద్దామని ఆచార్య కిరణ్ క్రాంతి చౌదరిపిలుపునిచ్చారు. ఆదివారం కళామందిరంలో జరిగిన తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి పుష్కరోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాపాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులతో విలువలు పెంపొందించడానికి సాహిత్యాన్ని చదివించడమే మార్గమన్నారు. శతావదాని ఆముదాల మురళి మాట్లాడుతూ.. పిల్లలకు సంపాదించడం అంటే సంస్కారాన్ని అందించడానికి కృషి చేయాలన్నారు. పద్యాలు కథలు సాహిత్యము సంస్కారాన్ని నేర్పుతాయన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 12 సంవత్సరాలుగా తెలుగు భాషా సాహిత్యల పరిరక్షణకు నిరంతరం కృషి చేయడం అభినందనీయమన్నారు. లక్షన్నర పుస్తకాలు పంచిపెట్టడం సామాన్య విషయం కాదన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి పద్యాల పోటీలలో వందకు పైగా పద్యాలు చెప్పిన 62 మంది పిల్లలకు బహుమతులు అందించడంతో బాటు కె శ్రీధర్ బాబు, ఎస్ శివకుమారి, ప్రశాంతి, రూపా దేవి,పద్మజా, గంగాధరం, ఖాజారా?న్ యాసిన్ షరీఫ్, రెడ్డమ్మ, షబానా, అనిత, మిట్ట లక్ష్మీలకు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పి తులసినాదం నాయుడు పుష్పాలు పుష్కరోత్సవ పురస్కారాలుఅందించారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ రెడ్డి,పలమనేరు బాలాజీ, మాధవ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, బాలసుందరం, మురళి, రేణుక, జొన్నవిత్తుల దాము, ధనంజయ, బేరి వాణి, బుజ్జమ్మ, విజయ్, బాబు,తదితరులు పాల్గొన్నారు.




## 104 సిబ్బందిలో దీపావళి నింపండి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** 104 సిబ్బంది పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేసి 104 సిబ్బంది జీవితాల్లో దీపావళి నింపాలని సీఐటీయూ అనుబంధ 104 యూనియన్ జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి బత్తిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. దీపావళి అంటే అందరి జీవితాల్లో వెలుగులు వస్తాయనీ, మా జీవితాల్లో అంధకారం నెలకొనే పరిస్థితి ఉందని వాపోయారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం 104 తిరుపతి జిల్లా యూనియన్ సమావేశం జరిగింది. గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలు అందక అప్పులు చేసి కుటుంబాలు పోషించుకుంటున్నామని అన్నారు. 2005 నుంచి పనిచేస్తున్న ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలనీ. 2020 నుంచి పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి. ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న అరియర్స్ ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి భువనేశ్వరి. వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీమోహన్. సిఐటియు నాయకులు పుల్లయ్య. గురవయ్య. వెంకటేష్. గంధం మణి తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

## యూటీఎఫ్ తొట్టంబేడు మండల కమిటీ ఎంపిక

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ తొట్టంబేడు మండల కమిటీ ఎంపిక ఆదివారం జరిగింది. స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా తొట్టంబేడు మండల శాఖా మహాసభ జరిగింది. అధ్యక్షులుగా వి.సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.రవికుమార్, గౌరవాధ్యక్షులుగా సుబ్రమణ్యం, కోశాధికారిగా ఢిల్లీబాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కే ముత్యాల రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవరాల నిర్మల హాజరయ్యారు. వచ్చే ఏడాది జనవరి 5,6,7,8 తేదీల్లో కాకినాడలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించారు. స్వర్ణోత్సవ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, కె మోహన్ బాబు, సి వెంకటక్క, దీపిక, హేమాంబరధరరావు, శ్రీనివాసులు, సూర్య ప్రకాష్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గోడ తెచ్చిన తంటా... ఇరవర్గాల మధ్య చిచ్చు

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట మండల పరిధిలోని ఇలుపూరు పంచాయితీ. పెరిమిటి పాడు లో వడ్డెర కులనాకి చెందిన రమేష్ ' తన ఇంటి చుట్టూ ప్రహారీ గోడను నిర్మించుకున్నారు. అయితే ఆవ్యక్తి వైయస్ ఆర్ 'కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి కావడం విశేషం దీన్ని జీర్ణించుకోలేని వ్యక్తి సమయం కోసం ఎదురు చూసిన యాదవ కులానికి చెందిన రమేష్ పట్టు పట్టి ఇటీవల మండల పరిషత్ అధికారుల చే ఆ గోడను తొలగించారు.

అప్పటి నుంచి ఆ గ్రామంలో ఇరువర్గాల మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటుంది ఇందులో భాగంగా ఆదివారం ఇరువర్గాలు డీ ' అంటే ' డీ ' అంటూ గొడవలకు దిగారు ఇరువర్గాలు పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు. గ్రామంలోకి వెల్లి ఇరువర్గాలకు నచ్చ చెప్పి వచ్చారు. అది తాత్కాలం అను కున్న ఇరు వర్గాలు సై' అంటే 'సై 'ఓ వర్గం రమేష్ ఇంటి మీదికి వెల్లి రచ్చ కి దిగారని పోలీసులకు 9 గం సమాచారం రావడంతో మల్లి పోలీసులు ఆ గ్రామానికి వెల్లారు. చూడాలి మరి ప్రహారీ గోడ తెచ్చిన తంటా ఎక్కడ వరకు పోయి ఆగుతుందో చూడాలి మరి.

# క్రీడా ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చి దిద్దుతాం

**-చిత్తూరులో జాతీయ క్రీడ మైదానాన్ని ఏర్పాటు చేస్తాం**

**- క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు**

**చిత్తూరు బ్యూరో మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ముందున్న ప్రథమ కర్తవ్యమన్నారు చిత్తూర్ పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్, రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు. పూతలపట్టు నియోజకవర్గం, కాణిపాకం,ఆగరం పల్లెలోని జడ్పీ హైస్కూల్లో 43వ రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల ఖో-ఖో పోటీలు ఆదివారం ముగిశాయి. బాలికల జట్టు విన్నర్స్ స్థానాన్ని తూర్పుగోదావరి జిల్లా కైవసం చేసుకోగా., రన్నర్స్ స్థానంలో శ్రీకాకుళం జిల్లా నిలిచింది. అలాగే ప్రకాశం జిల్లాకు చెందిన బాలుర జట్టు విన్నర్స్ గా నిలవగా..,కృష్ణాజిల్లా రన్నర్స్ తో సరి పెట్టుకుంది. ఈ నెల 25వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభమైన ఈ క్రీడా పోటీలు 27వ తేదీ ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గెలుపొందిన విజేత జుట్టుకు, క్రీడాకారులకు ఎంపీ , ఎమ్మెల్యే,శాప్ చైర్మన్ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను, బహుమతులను అందజేసి, వారి క్రీడా నైపుణ్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామీణ క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉండారని తెలిపారు. క్రీడలతో పాటు విద్యార్థులు చదువులో కూడా రాణించాలని సూచించారు. ఏ ఆటైనా క్రమశిక్షణ అవసరమని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, క్రికెట్ లో అత్యుత్తమ ప్రతిభ వున్న వినోద్



కాంబ్లీ.., క్రమశిక్షణ లేకపోవడం వల్ల క్రీడల్లో రాణించలేకపోయారని, సచిన్ టెండూల్కర్ క్రమశిక్షణతో మెలగడం వల్ల ఉన్నత స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు రైల్వే కన్సెషన్ పాసులు కేంద్రంతో మాట్లాడి ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. విజేతలైన బాల బాలిక క్రీడాకారులకు ఒక్కొక్కరికి వేయి రూపాయల చొప్పున 20 వేలు రూపాయలు అందించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళప్రసాదరావు.అదేవిందగా రన్నర్స్ కు 1000 రూపాయలు చొప్పున మూడస్థానం వచ్చిన వారికి 500 చొప్పున నగదు అందించారాయన. తమ కుమారుడు రాథేయ్ కన్సెషన్ అధినేత రాథేయ్ కంపెనీ ద్వారా నైపుణ్యం గల క్రీడాకారులకు ప్రోత్సాహకాలను అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు ప్రసాదరావు. ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ ఖో- ఖో క్రీడలు గ్రామీణ క్రీడలు కాదని, జాతీయ స్థాయి క్రీడలన్నారు. ఖో- ఖో ను జాతీయస్థాయిలో ఆడించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఒలంపిక్ క్రీడల్లో ఆంధ్ర టీం ఆడే విధంగా ఖో- ఖో క్రీడను అభివృద్ధి చేయాలన్నదే తమ అధినేత లక్ష్యమన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలోని క్రీడాకారులకు ఎమ్మెల్యే నిధుల నుండి ఆర్థిక సహాయం అందిస్తానని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. ఆగరం పల్లె ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయికి ఎంపికైన రమ్యశ్రీ కి ఎమ్మెల్యే 15 వేలు ఆర్థిక సహాయం అందించి, మాతృత్వాన్ని చాటుకున్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 4039 పాఠశాలలకు క్రీడా మైదానాలు లేవన్న విషయాన్ని గుర్తించామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్ర పేరుతో119 కోట్లు ప్రజాధనాన్ని వృధా చేశారని, క్రీడలను అభివృద్ధి చేయలేదని 17 సంవత్సరాలు నిండిన వారితో క్రీడలాడించి ఓట్లు కోసం కోట్లు నష్టం చేశారని ధ్వజమెత్తారు. కూటమి పర్వతం ఏర్పడ్డాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ క్రీడల అభివృద్ధికి ఎంత కృషి చేస్తున్నారని,. రాష్ట్రంలో 34 క్రీడలను గుర్తించి ప్రతి క్రీడలకు కావాల్సిన సామాగ్రిని పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రతి పాఠశాలకు క్రీడా మైదానాలు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. చిత్తూరు జిల్లాలో జాతీయస్థాయి క్రీడలు ఆడే విధంగా ఇండోర్ స్టేడియాన్ని నిర్మిస్తామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం క్రీడలను క్రీడాకారులను సర్వనాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసిన రవి నాయుడు.., ప్రస్తుతం కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోక సంఘం కార్యదర్శి సీతారామరెడ్డి, జిల్లా ఖో- ఖో సంఘం ప్రెసిడెంట్ ప్రవీణ్, కార్యదర్శి శరత్, డి ఎస్ డి ఓ బాలాజీ, రాష్ట్ర ఖో- ఖో కన్వీనర్ ప్రసాద్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సీ.ఆర్ రాజన్, కార్యదర్శి కోదండ యాదవ్, మండల కన్వీనర్ గిరిధర్ బాబు, కాణిపాక మాజీ చైర్మన్ మణి నాయుడు, మాజీ సర్పంచ్ మధుసూదన్, జడ్పీటీసీ సుచిత్ర, మాజీ జడ్పీటీసీ లత, హరిబాబు నాయుడు, సునీల్ చౌదరి, మోహన్ నాయుడు, దిలీప్ యాదవ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.